WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి: 02 | సంచిక: 49 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం 23 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

ఆటో కార్మిక సంఘం సిఐటియుమండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్

యుద్ధ ముగిసిన ప్రజలకు ఉపశమనం కల్పించని ప్రభుత్వాలు

పరవాడ :

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముత్యమాంబ ఆటో కార్మిక సంఘంసిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో ఆందోళన కార్యక్రమం జరిగింది.

## వాయుసేన విమానాశ్రయానికి

# సహకరిస్తాం

- రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. 20 నిమిషాలపాటు చర్చ
- వాయుసేన టెర్మినల్‌తోపాటు కార్గో, ఎమ్ఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలు కల్పించాలి
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి భేటీ
- మెట్రో ఫేజ్-2 అనుమతులపై చర్చ
- మూడు రోజుల దిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- మెట్రోరైలు ఫేజ్-2కు అనుమతులపై అశ్వినీవైష్ణవ్‌తో చర్చ



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన రైల్వేమంత్రితో రైల్‌భవన్‌లో సమావేశం అయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతుల అంశంపై ఆయనతో చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్షించినట్లుగా సమాచారం. ఇటీవల కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖను రాసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో మెట్రో రైలుకు ఐఆర్‌ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేవిధంగా చూడాలని లేఖలో కోరిన విషయం తెలిసిందే. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ముగ్గురు సమావేశం అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకు ముందు, రక్షణ - మిగతా3లో



## లక్నో అగ్నిప్రమాదంలో 14 మంది మృతి

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- లక్నో కోచింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం
- ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారణ
- ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటన
- సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు



## స్థానికతపై ద్వంద్వ విధానం తగదు

- స్థిరమైన ప్రమాణాలను పాటించాలన్న హైకోర్టు
- టీజీపీఎస్సీ అప్పీల్ పిటిషన్ కొట్టివేత
- అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేండ్లు తెలంగాణలో చదువలేదు
- కారణంతో అభ్యర్థిని స్థానికుడిగా గుర్తించలేదు



## బ్రిటన్ రాజకీయాల్లో సంచలనం..

- ప్రధాని పదవికి కీర్ స్టార్మర్ రాజీనామా!
- లేబర్ పార్టీ నాయకత్వాన్నీ వీడుతున్నట్లు ప్రకటన

## టెక్నాలజీ వినియోగం నుంచి సృష్టికర్తగా.. డిజిటల్ రంగంలో గ్లోబల్ పవర్‌హౌజ్‌గా భారత్

- గత 12 ఏళ్లలో గ్లోబల్ డిజిటల్ శక్తిగా ఎదిగిన భారత్
- 102 కోట్లకు చేరిన ఇంటర్నెట్ కనెక్షన్లు.. భారీగా పెరిగిన బ్రాడ్‌బ్యాండ్
- ఏఐ, సెమీకండక్టర్ల రంగంలో భారీ పెట్టుబడులు, కీలక ప్రాజెక్టులు



## రెండో విడతలో పూరిళ్లకే అధిక ప్రాధాన్యం

- 'షీర్‌వాల్' పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- నిర్మాణ వ్యయాలను దృష్టిలో పెట్టుకుని సర్కార్ కొత్త నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 24 వేల పూరిళ్లను గుర్తించిన అధికారులు
- 15 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మణానికి కొత్త పద్ధతి



హైదరాబాద్


ప్రతి మధ్యతరగతి, పేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా వారంతా పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు సహాయపడుతోంది. దీంట్లో భాగంగానే మొదట విడత ఇళ్లు మంజూరు చేశారు. దానికి అనుగుణంగా విడతల వారిగా నిధులను కేటాయిస్తున్నారు. ప్రస్తుతం రెండో విడత ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధమైతుంది. దీంట్లో ప్రధానంగా గుడిసెలలో - మిగతా3లో

## ఉద్ధవ్ థాకరేకు భారీ షాక్..



- షిండే వర్గంలో చేరిన ఆరుగురు ఎంపీలు
- లోక్‌సభలో 9 నుంచి 3కి పడిపోయిన యూబీటీ బలం
- ఆపరేషన్ టైగర్ విజయవంతమైందన్న ఏక్‌నాథ్ షిండే
- అభివృద్ధి నిధుల కోసమే పార్టీ మారామంటున్న ఎంపీలు
- ఎన్నికల తర్వాత అమ్ముడుపోయారంటూ ఉద్ధవ్ ఫైర్

## నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు



- ఆర్డీఎస్, తుంగభద్ర జలాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఉత్తమ్ సమీక్ష
- తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్న ఉత్తమ్
- జలవివాదాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఫోకస్ పెట్టింది. సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), తుంగభద్ర డ్యామ్ పరిధిలో తెలంగాణకు రావాల్సిన కృష్ణా నదీ జలాల వాటాపై ఈ మీటింగ్‌లో - మిగతా3లో




## భారత్‌లో డేటా సెంటర్ల విప్లవం.. ఏఐతో భారీ డిమాండ్!

- ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌తో భారత్‌లో పెరుగుతున్న డేటా సెంటర్ల డిమాండ్
- గోల్డ్‌మన్ సాక్స్ నివేదికలో కీలక అంశాల వెల్లడి
- ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా గుర్తింపు
- ముంబై, చెన్నై ప్రధాన కేంద్రాలుగా వేగంగా విస్తరణ



# లక్డారం భూములు కోల్పోతున్న దళిత రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు.




ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.
దళిత రైతులకు ప్రభుత్వం అన్యాయం చేయొద్దన్న ఎం ఆర్ పి ఎస్ నాయకులు.

తెలుగు జ్యోతి న్యూస్ 22 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం లక్డారం గ్రామంలో సర్వేనెంబర్ 498, లో 22 ఎకరాలు దళిత రైతుల అసైన్ భూములు ప్రభుత్వం తీసుకోవద్దని ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కు ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా దళిత రైతులు అసైన్డ్ భూముల్లో పంటలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. వారికి వేరే జీవనాధారం లేనందున ఇట్టి భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. దళిత రైతులకు జీవనాధారం లేకుండా ప్రభుత్వం భూములు తీసుకోవడం రైతులను నట్టేట ముంచేయడమే అవుతుందని జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ దళితులనే టార్గెట్ చేసి దళితుల అసైన్డ్ భూములు లాక్కోవడం దళితుల పైన ప్రభుత్వానికి వివక్ష ఉందా అని మేము ప్రశ్నిస్తున్నాం. దళితుల అసైన్ భూములకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే దళితుల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితులకు న్యాయం చేయాలని వారికి పట్టా పాస్ బుక్ లు ఇచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టోల్లా వెంకటేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, నటరాజు మాదిగ జిల్లా అధికార ప్రతినిధి, బి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, భూములు కోల్పోతున్న రైతులు మహిళలు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి నూతన జీవితం క్లిష్ట శస్త్రచికిత్సలో విజయం




లాపరోస్కోపిక్ స్ప్లెనెక్టమీ ద్వారా 7 ఏళ్ల బాలుడికి ఆశాజ్యోతి

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి , జూన్ 22,

అరుదైన కాలేయ సంబంధిత రక్తనాళాల వ్యాధితో బాధపడుతూ శారీరక ఎదుగుదల తీవ్రంగా దెబ్బతిన్న 7 ఏళ్ల చిన్నారి యశ్వంత్‌కు మెడికవర్ ఉమెన్ ఐ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు అత్యంత క్లిష్టమైన లాపరోస్కోపిక్ స్ప్లెనెక్టమీ (ప్లీహం తొలగింపు శస్త్రచికిత్స)ను విజయవంతంగా నిర్వహించి నూతన జీవితం అందించారు. యశ్వంత్ ఎక్స్ట్రా హెపాటిక్ పోర్టల్ వెయిన్ అబ్స్ట్రక్షన్ (ఈ హెచ్ పి వి ఓ ), తీవ్రమైన పోర్టల్ హైపర్‌టెన్షన్, భారీ ప్లీహం (మాసివ్ స్ప్లెనోమెగలీ), హైపర్‌స్ప్లెనిజం మరియు తీవ్రమైన రక్తహీనత వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ వ్యాధుల ప్రభావంతో అతని ఎదుగుదల గణనీయంగా మందగించి, 7 ఏళ్ల వయస్సులోనూ 5 ఏళ్ల బాలుడిలా కనిపించడం కుటుంబాన్ని ఆందోళనకు గురిచేసింది. వైద్య పరీక్షల్లో అతని ప్లీహం 17 సెంటీమీటర్ల వరకు పెరిగినట్లు గుర్తించగా, హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 6 గ్రాములు, తెల్ల రక్తకణాల సంఖ్య 2690/ఎంటకు పడిపోయినట్లు తేలింది. ఈ పరిస్థితి అతని రోగనిరోధక శక్తి, పోషకాహార స్థితి మరియు ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్లీహం అసాధారణంగా పెద్దదిగా ఉండటం వల్ల పొత్తికడుపులో శస్త్రచికిత్సకు అవసరమైన స్థలం పరిమితమైంది. అలాగే రక్తనాళాల విస్తృత వలయం కారణంగా రక్తస్రావం ప్రమాదం అధికంగా ఉండటంతో ఈ శస్త్రచికిత్స వైద్యులకు పెద్ద సవాలుగా మారింది. అయినప్పటికీ, నిపుణుల బృందం అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ టెక్నాలజీతో ఓపెన్ సర్జరీ అవసరం లేకుండా పూర్తిగా లాపరోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. వైద్యుల ప్రకారం, ఖచ్చితమైన ప్రణాళిక, ఆధునిక సాంకేతికతలు, బృంద సమన్వయం ఈ విజయానికి కీలకంగా నిలిచాయి. పిల్లల్లో కూడా క్లిష్ట పరిస్థితులకు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ సురక్షితమైన మరియు సమర్థవంతమైన చికిత్స మార్గమని ఈ కేసు నిరూపించింది. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం స్థిరంగా ఉండి, వైద్యుల పర్యవేక్షణలో వేగంగా కోలుకుంటున్నాడు. రాబోయే నెలల్లో అతని రోగనిరోధక శక్తి, రక్తపరీక్షల ఫలితాలు, పోషకాహార స్థితి మరియు శారీరక ఎదుగుదలలో గణనీయమైన మెరుగుదల కనిపించే అవకాశముందని వైద్యులు తెలిపారు. ఈ విజయంతో సంక్లిష్ట హెపటోబిలియరీ వ్యాధులు మరియు అధునాతన పీడియాట్రిక్ శస్త్రచికిత్సల నిర్వహణలో మెడికవర్ ఉమెన్ ఐ చైల్డ్ హాస్పిటల్స్ తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించింది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం





పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
ఇందిరా మహిళా శక్తి పథకం
ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహం
మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

తెలుగుజ్యోతి హైదర్ నగర్ డివిజన్:22 జూన్ :



మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “ఇందిర మహిళా శక్తి” కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఆల్విన్ సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ల మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ) సభ్యులకు “ఇందిరమ్మ” చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ సర్కిల్ పరిధిలో సుమారు 15 వేల మంది మహిళలకు చీరల పంపిణీ జరగడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడం కోసం అనేక సంక్షేమ, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు, ఆర్థిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందిస్తూ మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, చిన్నతరహా కార్మికులు, గృహ కార్మికులు, నిరుపేద కుటుంబాల మహిళలు అధిక సంఖ్యలో ఎస్ హెచ్ జి ల్లో చేరాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయ వృద్ధికి తోడ్పడేలా ఎలక్ట్రిక్ బస్సులు, పెట్రోల్ బంకులు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు వంటి రంగాల్లో స్వయం సహాయక సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎల్లమ్మబండలో మహిళల కోసం త్వరలోనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధే కుటుంబం, సమాజం, రాష్ట్ర అభివృద్ధికి బలమైన ఆధారం అని అన్నారు. మెప్మా అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆర్పీలు, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మెప్మా అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీల్లో కొత్తూరు జట్టు విజయం





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

యునైటెడ్ వే హైదరాబాద్, మైక్రోసాఫ్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. జూన్ 18 నుంచి 22 వరకు కొత్తూరు, నందిగామ మండలాల యువత కోసం ఈ పోటీలను నిర్వహించారు. కొత్తూరు మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో కొత్తూరు జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, పెంజర్ల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో ఇన్ముల్నర్వ గ్రామంలో వాలీబాల్, ఖో-ఖో, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి నవీన్ చారి, కర్రోళ్ళ సురేందర్, వీరమోని శివ ముదిరాజ్‌తో పాటు యునైటెడ్ వే హైదరాబాద్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు హాజరయ్యారు. విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందజేయడంతో పాటు ఫైనల్‌కు చేరిన జట్లకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక షీల్డ్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన క్రీడాకారులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లి

మియాపూర్ నరేన్ గార్డెన్‌లో ఏర్పాట్లు పూర్తి
ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:22 జూన్ :




శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ కో-ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఈ సమావేశం జూన్ 23, 2026 మంగళవారం ఉదయం 9 గంటలకు మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. అలాగే మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సంబిపూర్ రాజు, కె. నవీన్ కుమార్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు సమావేశానికి అతిథులుగా పాల్గొననున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రెడ్డి సతీష్ అరోరా కోరారు.

## నిన్న విమర్శలు నేడు ఆలింగనాలు..! ఇదేనా తెలంగాణ రాజకీయాల అసలు రూపం?



తెలుగుజ్యోతి బ్యూరో హైదరాబాద్: 22 జూన్ :

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పై గతంలో తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తాజాగా ఢిల్లీలో ఆయనను కలవడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. ప్రజల ముందు ఒక విధంగా మాట్లాడి, రాజకీయ అవసరాల కోసం మరో విధంగా వ్యవహరించడం నేటి రాజకీయ నాయకుల సాధారణ ధోరణిగా మారిందని ఆయన విమర్శించారు. “ఆరోపణలు నిజమైతే సమావేశాలు ఎందుకు? సమావేశాలు అవసరమైతే గత ఆరోపణలకు సమాధానం ఏమిటి?” అనే ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువలు, ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి కేవలం రాజకీయ లాభనష్టాలే ప్రధానంగా మారితే ప్రజాస్వామ్యం బలహీనపడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాలు ప్రజల సమస్యల పరిష్కారం వైపు కాకుండా పరస్పర విమర్శలు, రాజకీయ అవసరాల చుట్టూ తిరుగుతున్నాయనే అభిప్రాయం బలపడుతోందన్నారు. “రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని నాయకులు చెబుతారు. కానీ ప్రజలను శాశ్వతంగా మర్చిపోతారని అనుకోవడం వారి పొరపాటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. సరైన సమయంలో తమ తీర్పును కూడా ఇస్తారు” అని పేర్కొన్నారు.

# రెండో విడతలో పూరిళ్లకే అధిక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

నివసించేవారినే లక్ష్యంగా తీసుకోనుంది. అలాగే వీరికి 'షీర్?వాల్'? టెక్నాలజీ పద్ధతిలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు ఏర్పాటు చేస్తోంది.

**రాష్ట్రవ్యాప్తంగా 24వేల పూరిళ్లు**

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఆ క్రమంలో పూరిళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించారు. అప్పుడు ప్రాథమికంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది పూరి గుడిసెల్లో నివసిస్తున్నట్లు తేలింది. దీంతో రెండో విడతలో గుడిసెల్లో నివసించే వారికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే షీర్‌వాల్ టెక్నాలజీ పద్ధతిలో ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా హౌసింగ్ కార్పొరేషన్ ప్రణాళికలు రూపొందిస్తోంది.

**నిర్మాణ వ్యయానికి చెక్!**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేరిట ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ. 5 లక్షలను విడుదల చేస్తోంది. అయితే ప్రస్తుతం ఇటుక, సిమెంట్, ఐరన్, ఇసుక వంటి ముడి వస్తువులకు భారీగా ధరలు పెరిగిపోయాయి. దీనివల్ల ప్రభుత్వం అందించే సహాయంతో పాటు వారికి ఇంకా అదనంగా ఖర్చు అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పూరిళ్లలో నివసించే వారు ముందుగా డబ్బులు పెట్టి నిర్మించుకోలేరు. అందుకే ప్రభుత్వం షీర్‌వాల్ పద్ధతిలో ఇంటిని నిర్మించి ఇస్తామని అంటుంది.

**నమూనా ఇల్లు నిర్మాణం**

ఈ షీర్‌వాల్ టెక్నాలజీని ఉపయోగించి ఓ స్టార్టప్ కంపెనీ పోయిన సంవత్సరం సంగారెడ్డి జిల్లా జిన్నారంలో 400 చదరపు అడుగుల్లో నమూనా ఇంటిని చేపట్టింది. ఇది



విజయవంతంగా పూర్తి అయ్యింది. ఇటీవల కుమురం భీం జిల్లా కెరమెరి మండలం కొఠారి పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో షీర్‌వాల్ పద్ధతిలోనే ఇళ్లను నిర్మించారు. పూర్తి చేసిన ఇళ్లను లబ్ధిదారులకు అందించారు.

**15 రోజుల్లోనే పూర్తి**

22.3 అడుగుల పొడవు, 18 అడుగుల వెడల్పుతో మొత్తం 400 అడుగులతో స్లాబ్ వచ్చే విధంగా సంగారెడ్డి జిల్లా జిన్నారంలో ఓ నమూనా ఇల్లు నిర్మాణం చేపట్టారు. దానికి 8ఎంఎం, 10ఎంఎం స్టీల్, రెడీమిక్స్‌డ్ సెల్ఫ్ కాంపాక్టింగ్ కాంక్రీట్, అల్యూమినియం ప్యానెల్ వినియోగించారు. ఈ పద్ధతిలో ఇల్లు నిర్మాణం కోసం మొత్తం 15 రోజుల సమయం పడుతుంది. మొదట ఐదు రోజులు పునాది వేస్తారు. ఆ తర్వాత ఆరు రోజుల పాటు శ్లాబ్? నిర్మాణం ఉంటుంది. మిగిలిన నాలుగు రోజుల్లో ప్లాస్టరింగ్? వంటి పనులను పూర్తి చేస్తారు. అయితే ఇదంతా కేవలం రూ. లక్షల్లోనే ఖర్చు అవుతుంది.

# రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్‌బంద్‌కు ఏబీవీపీ పిలుపు

విద్యాసంస్థల్లో ఫీజుల పెంపు, మౌలిక వసతుల కొరత సహా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ జూన్? 23న ఏబీవీపీ బంద్?కు పిలుపునిచ్చింది. ఈ బంద్?కు అన్నివర్గాల వారు సహకరించాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు. కార్పొరేట్?, ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డకట్ట వేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వ్యాప్త బంద్?కు పిలుపునివ్వడంతో ఇప్పటికే పలు ప్రైవేటు పాఠశాలలు మంగళవారం సెలవు ప్రకటించారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్‌లకు మేసేజ్‌లను పంపించారు. బంద్ కారణంగా పాఠశాలకు రేపు హాలిడే ప్రకటించినట్లుగా మేసేజ్‌లో పేర్కొన్నారు.

**ఏబీవీపీ ముఖ్యమైన డిమాండ్లు ఇవే**

ప్రైవేటు, కార్పొరేటు స్కూళ్లలో విచ్చల విడిగా ఫీజుల దోపిడీని అరికట్టేందుకు చట్టం తీసుకురావాలి.

ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఖాళీగా ఉన్న ఎంఈవో, డీఈవో పోస్టులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందిని నియామకాలు చేపట్టాలి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి.

విద్యార్థులకు వెంటనే యూనిఫార్మ్‌లు అందించాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలి

ప్రైవేటు పాఠశాలల మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫార్మ్ అమ్మకాలు నిషేధించాలి

ఎన్?ఈపీ 2020 అమలు చేయాలి

**విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్**



పాఠశాల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్డీకపూల్?లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ఇవాళ ఏఐఎస్ఎఫ్ ముట్టడించింది. ర్యాలీగా వచ్చిన నాయకులు కార్యాలయం ముందు బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కార్యాలయంలోనికి వెళ్లేందుకు యత్నించిన ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు తోపులాట, వాగ్వాదం జరిగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి సర్కారు పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. తెలంగాణలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించే చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఒక్క ట్వీట్ మూడు రాష్ట్రాల అలర్ట్

**హైదరాబాద్ :** దేశంలోని స్పేస్-టెక్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణాది రాష్ట్రాల మధ్య సోషల్ మీడియా వేదికగా ఒక అపూర్వమైన వ్యూహాత్మక యుద్ధం నడుస్తోంది. ప్రముఖ అంతరిక్ష సాంకేతిక స్టార్టప్ పిక్సెల్ కో-ఫౌండర్ క్షితిజ్ ఖండేల్వాల్ చేసిన ఒకే ఒక్క పోస్ట్.. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల మధ్య హైవోల్టేజ్ పోటీకి తెరలేపింది. బెంగళూరు శివార్లలో తమ ఉపగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి భూమిని సేకరించడం ఎంత నరకంగా మారిందో వివరిస్తూ పిక్సెల్ కో-ఫౌండర్ క్షితిజ్ ఖండేల్వాల్ చీ లో ఒక పోస్ట్ పెట్టారు. భూమిని సేకరించడం కంటే.. అసలు అంతరిక్షంలోకి వెళ్లే ఉపగ్రహాలను తయారు చేయడమే చాలా సులభం అనిపిస్తోంది అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ అయ్యాయి. బెంగళూరు లాంటి గ్లోబల్ టెక్ హబ్‌లో భూసేకరణ, అనుమతుల ప్రక్రియల్లో ఉన్న రెడ్-ట్యాపిజం ను ఈ ట్వీట్ ఎత్తిచూపడంతో పొరుగు రాష్ట్రాలు దీనిని ఒక అద్భుతమైన అవకాశంగా మార్చుకున్నాయి. ఈ పోస్టుపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత వేగంగా స్పందించారు. "క్షితిజ్.. బెంగళూరుకు సరిగ్గా ఆనుకుని, ఇన్వెస్టర్లకు స్వర్గధామం లాంటి అనంతపురం జిల్లా మన పక్కనే ఉంది. అక్కడ మేము స్పేస్ సిటీలు, ఏరోస్పేస్ పార్కులు, రెడీ-టు-గో ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్స్‌ను సిద్ధం చేస్తున్నాం. ఫౌండర్లు భూమి కోసం వేటాడుతూ సమయం వృథా చేసుకోకుండా నేరుగా ఉపగ్రహాల తయారీపై దృష్టి పెట్టవచ్చు. వెల్‌కమ్ టు ఏపీ" అంటూ లోకేష్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. దీనికి మద్దతుగా ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ కూడా కర్ణాటకను టార్గెట్ చేస్తూ.. "కొన్ని ఎకోసిస్టమ్స్ మిమ్మల్ని అనుమతుల కోసం ఆఫీసుల చుట్టూ పరిగెత్తేలా చేస్తాయి.. కానీ ఆంధ్రప్రదేశ్ మీకు నేరుగా లాంచ్ ప్యాడ్



అందిస్తుంది" అంటూ హాట్ కామెంట్స్ జోడించింది. సొంత రాష్ట్రంలోని స్టార్టప్ పొరుగు రాష్ట్రానికి తరలిపోయే ప్రమాదం ఉందని గ్రహించిన కర్ణాటక భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ వెంటనే రంగంలోకి దిగారు. క్షితిజ్ పోస్టుకు రిప్లై ఇస్తూ.. "నా ఆఫీస్ మరియు అధికారులు తక్షణమే మీతో టచ్‌లోకి వస్తారు. మీ సమస్యలను వ్యక్తిగతంగా సమీక్షించి, భూసేకరణ మరియు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తాం" అని హామీ ఇచ్చారు. బెంగళూరు సిలికాన్ వ్యాలీ ట్యాగ్‌ను కాపాడుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. ఈ బెంగళూరు-ఆంధ్ర వివాదంలోకి తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి కీర్తన అనూహ్యంగా ప్రవేశించారు. హోసూర్ సరిహద్దులో ఉన్న తమిళనాడు ఎందుకు ఈ ప్రాజెక్ట్‌ను దక్కించుకోకూడదని నెటిజన్లు ప్రశ్నించడంతో ఆమె అత్యంత హుందాగా, పవర్‌ఫుల్ కౌంటర్ ఇచ్చారు. తాము గైడెన్స్ తమిళనాడు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఇన్వెస్టర్ వెబ్‌సైట్, చీ, లింక్డ్ఇన్, ఈమెయిల్ లేదా కేవలం ఒక చిన్న రెఫరల్.. ఇలా ఏ మార్గంలో క్వెరీ పంపినా, చిన్న ఎంట్రప్రెన్యూర్‌ను కూడా సమానంగా, అత్యంత సీరియస్‌గా తీసుకుంటామని చెప్పారు. భారతదేశంలో ఒకప్పుడు పెట్టుబడుల కోసం ఫౌండర్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వచ్చేది. కానీ ఈరోజు, ఒక స్టార్టప్ ఫౌండర్ పెట్టిన చిన్న అసంతృప్తి ట్వీట్‌కు ముగ్గురు రాష్ట్రాల మంత్రులు పోటీ పడి మరీ నిమిషాల వ్యవధిలో పరిష్కారాలు చూపడం భారతీయ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో వచ్చిన విప్లవాత్మక మార్పుకు నిదర్శనం. ల్యాండ్ అక్విజిషన్ , రెడ్-ట్యాపిజం వంటి పాత కాలపు అడ్డంకులను తొలగించి, ఇన్వెస్టర్లకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కల్పించడంలో దక్షిణాది రాష్ట్రాల మధ్య సాగుతున్న ఈ ఆరోగ్యకరమైన పోటీ దేశ ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నఅభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సన్నాలకే పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

4 కేజీల తరుగును తీస్తున్నారు. వీటిని గుర్తించిన ప్రభుత్వం ఏడు రకాల సన్నాలనే పండించాలని రైతులకు సూచిస్తోంది. రైతు వేదికల్లో ఈ నెల 23 నుంచి విత్తన మేళాలను నిర్వహించి, వాటి ప్రయోజనాలపై అన్నదాతలకు విస్తృత ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. వీటికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు (ఎంఎస్?పీ) అదనంగా రూ.500 బోనస్?ను చెల్లించాలని భావిస్తోంది.

ఆ 7 రకాలు ఇవే :

తెలంగాణ సోన రకం (ఆర్ఎన్ఆర్-15048) : పంట కాలం వ్యవధి 120నుంచి 125రోజులు ఉంటుంది. ఇవి బ్లాస్ట్ వ్యధిని తట్టుకోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. హెడ్ రైస్ రికవరీ 67 శాతంపైనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

సాంబ మసూరి రకం (బీపీటీ-5204) : ఈ పంట కాలపరిమితి 145 నుంచి 150 రోజులు ఉంటుంది. సుగంధబరితమైన ధాన్యం గింజ. ఎగుమతులకు అనుకూలంగా ఉంటుంది.

కేఎన్ఎం (1638) : కేఎన్?ఎం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు ఉంటుంది. వ్యాధులను తట్టుకొనగలిగే శక్తి ఉంటుంది.

హెచ్ఎంటీ సోన : ఈ పంట కాలపరిమితి 135 నుంచి 145 రోజులు ఉంటుంది. సూపర్ ఫైన్ రకం తెల్లని గింజ. అద్భుతమైన రుచి. మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి మంచి డిమాండ్ ఉంది.

జైశ్రీరాం : ఈ రకం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు. అధిక దిగుబడినిస్తుంది. వర్షాకాలం, యాసంగి సీజన్‌లో సాగుకు అనుకూలం.

వీజీఎల్-44 : వీజీఎల్ పంట కాలవ్యవధి 130 నుంచి 145 రోజులు ఉంటుంది. స్థిరమైన దిగుబడి. అన్నిరకాల నేలలకు అనుకూలం.

కేఎన్ఎం (7715) : ఈ పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు. సూపర్ ఫైన్ రకం. మార్కెట్‌లో వీటిని మంచి డిమాండ్ ఉంది. సాగులోనూ స్థిరత్వం ఉంటుంది.

సన్నాలకే పెద్దపీట : ఎల్‌నినో నేపథ్యంలో క్రయవిక్రయాలు, ఎగుమతులు, వినియోగ అవసరాల నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలో వరి సాగులో సన్నాలకే పెద్దపీట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వానాకాలం సీజన్‌లో 1.34 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని వ్యవసాయశాఖ భావించగా ఇందులో 69 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. వాటిల్లో 7 సన్న రకాలనే 38.19 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ 7 రకాలే గత సీజన్‌లో 27.88 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. నిరుటి కంటే 10.31 లక్షల పెంచి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. బోనస్ వర్తింపు, సాగు విస్తీర్ణం పెంపుదల, పంపిణీ, సబ్సిడీ, విత్తనాల లభ్యత, తదితర అంశాలను వ్యవసాయ శాఖ మంత్రిమండలి ఆమోదానికి సమర్పించింది. ముందు పూర్తి ధర చెల్లించాలి : రైతన్నలు కొనుగోలు చేసిన విత్తనాలకు ముందుగా పూర్తి ధరను చెల్లించాల్సి ఉంటుంది. పంట కాలం ముగిసేంత వరకు బిల్లును భద్రపరచుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈవో) ఆ రైతు పొలాన్ని సందర్శించి, కొనుగోలు చేసినటువంటి విత్తనాలనే పంట సాగుకు ఉపయోగించారని ధ్రువీకరిస్తారు. అప్పుడు విత్తన సబ్సిడీ రైతుల అకౌంట్లలో పడుతుంది.

## నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్డీఎస్ కింద తెలంగాణకు చట్టబద్ధంగా కేటాయించిన నీటి వాటా విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తుంగభద్ర జలాల వినియోగంలో ఎగువ రాష్ట్రాలు (కర్ణాటక, ఏపీ) తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునళ్లు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అంతర్రాష్ట్ర సమావేశాల వేదికగా తెలంగాణ హక్కులను చాలా బలంగా వినిపించాలని స్పష్టం చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ అంతర్రాష్ట్ర జల వివాదాలపై చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## స్థానికతపై ద్వంద్వ విధానం తగదు..



**హైదరాబాద్ :** ఉద్యోగ నియామకాల్లో అభ్యర్థుల స్థానికత నిర్ధారణ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) అమలు చేస్తున్న విధానాన్ని హైకోర్టు తప్పుపట్టింది. టీజీపీఎస్సీ ద్వంద్వ విధానాన్ని అమలు చేస్తున్నదని తేల్చింది. ఒక సందర్భంలో అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేండ్లు తెలంగాణలో చదువలేదన్న కారణంతో అభ్యర్థిని స్థానికుడిగా గుర్తించలేదని, మరో సందర్భంలో 1 నుంచి 7వ తరగతి వరకు తెలంగాణ వెలుపల చదివారనే కారణంతో స్థానికతను నిరాకరించిందని పేర్కొంటూ.. ఇది సరైన విధానం కాదని స్పష్టం చేసింది. స్థానికత నిర్ధారణకు చట్టబద్ధంగా నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించడంలో టీజీపీఎస్సీ విఫలమైందని ఆక్షేపించింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018లోని పేరా-7లో పేర్కొన్న నిబంధనలను విడివిడిగా కాకుండా సమగ్రంగా చదువాలని, వాటికి సంబంధించిన వ్యాఖ్యానాలను కూడా పరిగణనలోకి తీసుకుని సమిష్టిగా అమలు చేయాలని పేర్కొన్నది. స్థానికత విషయంలో రాజ్యాంగబద్ధ సంస్థగా టీజీపీఎస్సీ స్థిరమైన, ఒకే తరహా ప్రమాణాలను పాటించాలని ఆదేశించింది. 2022 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) నియామకాల వ్యవహారంలో పీ నిశాంత్ అనే అభ్యర్థిని స్థానికుడిగా పరిగణించాలన్న సింగిల్ జడ్జి తీర్పుపై టీజీపీఎస్సీ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ పీ శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగరావు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తాం



-మొదటిపేజీ తరువాయి

మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో దాదాపు 20 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు. వాయుసేన టెర్మినల్‌తోపాటు కార్గో, హ్యాంగర్, ఎమ్ఆర్‌వో సౌకర్యాలు కల్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాంగర్స్ ఏర్పాటుకు ఆదిలాబాద్ విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో ప్రాజెక్టును త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు.

# పాత్రికేయుల సేవలు సమాజానికి దిక్సూచి సి జి ఆర్, ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.






**ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పాత్రికేయులది.**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 22 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

గుమ్మడిదల న్యూస్..

పాత్రికేయుల సేవలు సమాజానికి దిక్సూచి అని కొనియాడారు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. గుమ్మడిదల మండల ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు సమాజానికి దిక్సూచిలా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడమే కాకుండా సామాజిక బాధ్యతతో వార్తలను అందించే జర్నలిస్టుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత సమర్థవంతంగా పనిచేయాలని( సి జి ఆర్) ట్రస్టు చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన రెడ్డి ఆకాంక్షించారు. పాత్రికేయులు మాట్లాడుతూ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మమ్మల్ని ఆహ్వానించి సత్కరించినందుకు వారికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పనిచేస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలో రాత్రింబవళ్లు పనిచేస్తున్నామని తెలియజేశారు.

# కొండాపూర్ లో నువానాచురల్ డైమండ్ ఆభరణాల ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ డైమండ్స్

తెలుగుజ్యోతి, కొండాపూర్ జూన్ 22:

ముంబై మలబార్ గోల్డ్ డైమండ్స్ తన తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాలకలెక్షన్ నువానూవా ను ఆవిష్కరించింది. ప్రకృతిలో కనిపించే సున్నితమైన ఆకృతులు, నిర్మాణాలు అందమైన స్ఫూర్తి పొందినఈ కలెక్షన్.ప్రకృతి అద్భుతాలను ఆధునిక విలాసవంతమైన శైలితో మేళవించే ప్రత్యేక ప్రయత్నంగా రూపొందించబడింది.గీతలు. తేనెగూడు నమూనాలు. భూమి సహజంగా సృష్టించిన ఆకృతులు జీవంతో నిండిన ప్రకృతి డిజైన్‌ల వంటి తరచుగా మన దృష్టికి అందని సూక్ష్మ అంశాలను ఈ కలెక్షన్ సంబరంగా ప్రతిబింబిస్తుంది.
18టిన్ క్యారెట్

**14 టిన్ క్యారెట్ బంగారంతో రూపొందించిన**

ఈకలెక్షన్‌లో న్యాచురల్ డైమండ్స్‌ను రంగురంగుల రత్నాలు.సిరామిక్ కలర్ ఎనామెలింగ్ బహువర్ణ రోడియం ఫినిష్‌లతో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్మాణ బలాన్ని, సున్నితమైన అందాన్ని సమతుల్యం చేసే ఈ ఆభరణాలు వివిధ సందర్భాలకు అనువుగా ఉండే ఆధునిక సొగసైన రూపాన్ని అందిస్తాయి. ప్రతి డిజైన్ ప్రకృతి ఆకృతుల







వైవిధ్యాన్ని నైపుణ్యపూర్వకమైన హస్తకళ, ప్రవాహమయమైన రూపాలుసమకాలీన సౌందర్యంతో వ్యక్తపరుస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ నువా కలెక్షన్ యొక్క ఈ కొత్త ఎడిషన్, న్యాచురల్ డైమండ్స్ ద్వారా ఆధునిక ప్రకృతి అత్యుత్తమ సృష్టులు ప్రపంచవ్యాప్త డిజైన్ ప్రభావాలను ప్రతిబింబిస్తుంది.ఈ కలెక్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కరీనా కపూర్ సహజమైన సొగసు ఆత్మవిశ్వాసం కాలాతీత ఆకర్షణ, వ్యక్తిత్వం, ఆధునిక స్త్రీత్వం శాశ్వత విలాసాన్ని వేడుక చేసుకునే ఈ కలెక్షన్ స్ఫూర్తిని అద్భుతంగా ప్రతిబింబిస్తాయి. మలబార్ గోల్డ్ డైమండ్స్ కొండాపూర్ షోరూమ్‌లో కస్టమర్స్ చేతుల మీదుగా నూవా కలెక్షన్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ వినియోగదారులు ఆభరణాలు ఈ కలెక్షన్‌లోని ప్రత్యేక డిజైన్లు సమకాలీన డైమండ్ ఆభరణాలను ప్రత్యేకంగా వీక్షించారు. ఈ ఆవిష్కరణతో ఈ ప్రాంతంలోని వినియోగదారులకు నూవా కలెక్షన్‌ను పరిచయం చేయడంతో పాటు,నేచురల్ డైమండ్
ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం స్టాఫ్ కస్టమర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మా ఊరికి డబుల్ రోడ్డు మోక్షం ఎప్పుడు..?



**నందిగామ నుంచి నర్సప్పగూడ చేగూర్ రహదారి విస్తరణకు ఎప్పుడు నందిగామ మండలం జర్నల్ సెక్రెటరీ ఎన్కిరాల నరసింహ గౌడ్ డిమాండ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

నందిగామ నుంచి నర్సప్పగూడ మీదుగా చేగూర్ వరకు ఉన్న ప్రధాన రహదారిని వెంటనే డబుల్ రోడ్డుగా విస్తరించాలని నందిగామ మండల బిజెపి పార్టీ జర్నల్ సెక్రెటరీ ఎన్కిరాల నరసింహ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఈ మార్గంలో సింగిల్ రోడ్డు మాత్రమే ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ప్రత్యేకించి రెండు భారీ లారీలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ రహదారిపై నిత్యం గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణిస్తున్న నేపథ్యంలో డబుల్ రోడ్డు నిర్మాణం అత్యవసరమని అన్నారు.ప్రజల భద్రత, రవాణా సౌకర్యాల దృష్ట్యా నందిగామ–నర్సప్పగూడ–చేగూర్ రహదారి విస్తరణ పనులను ప్రభుత్వం తక్షణమే చేపట్టి ప్రజలకు డబుల్ రోడ్డు మోక్షం కల్పించాలని బిజెపి పార్టీ నందిగామ మండల జనరల్ సెక్రెటరీ ఎన్కిరాల నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన అంజయ్య యాదవ్

**డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, హెచ్‌ఎండీఏ ప్లాట్లపై బీఆర్ఎస్ వినతి**

**బొబ్బిలి చెరువులో అక్రమ మట్టి రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తి పారదర్శకతతో అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే షాద్‌నగర్ పట్టణ పరిధిలోని బొబ్బిలి చెరువులో గత నెల రోజులుగా జరుగుతున్న అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు కేటాయించిన హెచ్‌ఎండీఏ ప్లాట్లను లబ్ధిదారులకు తక్షణమే రిజిస్ట్రేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీమతి సభిత ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీమతి సురభి వాణీ దేవి, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆవుల మంద శివశంకర్ కుటుంబం



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ ఉపసర్పంచ్, నందిగామ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకుని రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, రైతుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

## ఈదులపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఈదులపల్లి గ్రామ సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ , ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల నరసింహులు, డిప్యూటీ సర్పంచ్ సంధ్యారాణి శేఖర్, బీఆర్ఎస్ నాయకుడు జయరాం గౌడ్, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సొంత నిధులతో బ్యాగులు పంపిణీ చేసిన సర్పంచ్ పడమటి అనంతరెడ్డి.

**విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం బివారి అభివృద్ధి మాకు ముఖ్యం...**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 22 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఆ గ్రామ సర్పంచ్ పడమటి అనంతరెడ్డి తన సొంత నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తన సొంత గ్రామం జన్మనిచ్చిన గుంతపల్లి గ్రామంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజల మన్ననలు పొందినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ యువకులు పాల్గొన్నారు. పడమటి అనంతరెడ్డి. తన సొంత గ్రామముతో పాటు మండలంలో అన్ని గ్రామాల్లో తోచిన సహాయ, సహకారాలు అందిస్తూ ముందుకు వెళుతున్న పడమటి అనంతరెడ్డి. గత పది సంవత్సరాల నుంచి వారి సొంత గ్రామంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. కొండాపూర్ మండల పరిధి గ్రామాలలో దేవాలయాల అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి, అనారోగ్యముతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు, పేదవారి పెళ్లిళ్లకు, పేదవారి అంత్యక్రియలకు, క్రీడాకారులకు, ఓల్డ్ ఏజ్ వారికి, విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి మండలంలో ప్రజల మన్ననలు పొందుతూ ఉన్న గుంతపల్లి సర్పంచ్, బి ఆర్ ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి: ఏఐఎఫ్‌డిఎస్






**నూతన జాతీయ విద్యా విధానం ఉపసంహరణ**

**నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు డిమాండ్**

**తెలుగుజ్యోతి హైదరాబాద్, జూన్ 22:**

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ ఎఫ్ 2020)ను ఉపసంహరించుకోవాలని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ డిమాండ్ చేశారు.ఓంకార్ భవన్, హైదరాబాద్‌లో జూన్ 21, 22 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల రెండవ రోజు కార్యక్రమం ప్రిన్సిపల్ వి. భారత్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్, డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల విద్యారంగం నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత వహించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపిస్తూ మతోన్మాదాన్ని పెంచుతోందని విమర్శించారు.నీట్ పరీక్షలో పేపర్ లీకేజీలు వరుసగా జరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. పరీక్ష వ్యవస్థ పూర్తిగా విఫలమైందని, దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.విద్యను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థుల అవకాశాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అసలు నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులతో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు పల్లె మురళి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, జబ్బర్, పోతుగంటి కాశి, టికంటి కుమార్, మార్త నాగరాజు, సందీప్, బిందు, అక్షయ, హన్సిక, రాకేష్, రాజు, సమీర్, లోకేష్, గణేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇంటి కొరకు మరో ఇండ్ల పోరాటానికి

# వామపక్షాలు సంసిద్ధం




**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ఇళ్లు, ఇంటి స్థలం సాధించడమే లక్ష్యంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమం తరహాలో మరో పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. ఇందులో భాగంగా గుండ్ల సింగారం, గోపాల్ పూర్ తొలగించిన గుడిసెల స్థానాలలో పేదలకు ఇళ్ల కట్టించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఐ(ఎం) ఇతర వాపపక్ష పార్టీల ఆధ్వర్యంలో 10 వేల మందితో ఈ నెల 27న హనుమకొండలో భారీ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను అధికారులు బందిపోటు దొంగలల చొరబడి రాత్రి రాత్రికి వాటిని తొలగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యుత్సాహంతో అధికారులు ఎక్కడెక్కడ గుడిసెలు తొలగించారో అక్కడ తిరిగి గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, వరంగల్ జిల్లా సెక్రటరీ బాషామియా, హనుమకొండ జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, ఎంసిపిఐ నాయకులు సుధాకర్, ఎస్ నాయకులు భరత్ పాల్గొన్నారు. పేదలకు ఇళ్లను సాధించడమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు : కూనంనేని సాంబశివరావు సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు దక్కేలా కమ్యూనిస్టు పార్టీలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని వామపక్ష పార్టీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన దశల వారి ఉద్యమ కార్యాచరణను ఆయన వెల్లడించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం జూలై 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను సేకరించి జూలై 6న హైదరాబాద్ (ఇందిరాపార్క్) వేలాది మందితో ధర్నా నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పేదల నుంచి సేకరించిన దరఖాస్తులను నేరుగా సమర్పిస్తామన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి స్పందన మేరకు తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని వారు చెప్పారు. ఈ 'మహత్తర గుడిసెల పోరాటానికి' ఏ పేరు పెట్టాలనేది జూలై 2న సమావేశమై నిర్ణయించనున్నట్లు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి ఇళ్ళను కూల్చడం దుర్మార్గం హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో గత 4 ఏళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి సమయంలో గ్రామంపై పడి ఎలాంటి విచక్షణ లేకుండా పేదల ఇళ్ళను కూల్చివేయడం దుర్మార్గమని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లలు అని కూడా చూడకుండా బలవంతంగా లాగిపడేసి అడ్డంవచ్చిన యువకులు, వృద్ధుల కాళ్ళు చేతులు మడిచి మరీ బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి, సుమారు 300 నుండి 400 మందిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకప్పుడు అక్కడ ఉన్న 'కోమల కుంట' అనే చెరువును ప్రభుత్వం పూడ్చి, ఎస్ కాల్వను తవ్వేందుకు సిద్ధమైందని, ఇదే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డి సర్వే నంబర్ 174, 175 కింద ఉన్న 56 ఎకరాల భూమిలో దాదాపు 1400 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా మరో 40 మందికి ఇక్కడే పట్టాలు ఇవ్వగా ప్రస్తుతం బాధితులు కేవలం 8 ఎకరాల పరిధిలోనే గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. ఇక్కడ, కాల్వ ద్వారా నీరు వచ్చే పరిస్థితి లేకపోయినా అధికారులు అత్యుత్సాహంతో గుడిసెలు కూల్చివేశారని, ఇప్పటికే ఈ సర్వే నంబర్లలోని వందలాది ఎకరాలు ఇతరుల ఆధీనంలో ఉన్నాయని, వాటిని ఎందుకు కూల్చివేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కూల్చివేతలకు సంబంధించి స్థానిక ఎంఎల్ ఏ వివరణ కోరగా తనకు తెలియదని తప్పించుకున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, సలహాదారు నరేందర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇదే తరహాలో రెండు రోజుల కింద గోపాల్ ప్రాంతంలో సిపిఐ(ఎం) నాయకత్వంలో పేదలు వేసుకున్న గుడిసెలను కూడా ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కూల్చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేశారన్నారు. గతంలో వెలుగుమట్లలోనూ ఇలాగే జరిగిందని, కూల్చేసిన చోటే మళ్ళీ ఇళ్ళు కట్టించి ఇస్తామని ప్రభుత్వం చెప్పడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. గోపాల్ గుండ్ల సింగారం బాధితులకు వెలుగుమట్ల తరహాలోనే ప్రత్యామ్నాయ ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మహానగరంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో లక్షలాది మంది పేదలు 25, 30, 50 గజాల లోపు చిన్న చిన్న గుడిసెల్లో, మురికివాడల్లో నివసిస్తున్నారని వివరించారు. వీరంతా భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు, మిగులు భూముల్లో దశాబ్దాలుగా ఉంటున్నారని వీరందరికి పట్టాలను ఇవ్వాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. పేదలపై అక్రమ కేసులు అన్యాయం : అబ్బాస్ అబ్బాస్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్ వెలుగుమట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పేదలు వేసుకున్న దాదాపు 2 వేల గుడిసెలను ప్రభుత్వం అమానుషంగా కూల్చివేయడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పేదలపై అక్రమంగా కేసులు బనాయించి 40 నుండి 50 రోజుల పాటు జైళ్లలో పెట్టడం అత్యంత దారుణమన్నారు. 2007లో జరిగిన భూపోరాటంలో ముదిగొండ కాల్పుల్లో ఏడుగురు పేదలు ప్రాణాలు కోల్పోయారని, ఆతర్వాతే అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు ఆ పథకం కింద పట్టాలు పొందిన వారి ఇళ్లను కూడా నేడు ప్రభుత్వం కూల్చివేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.పేద ప్రజలపై బుల్డోజర్లు ఎక్కించకండి: గోవర్ధన్ప్రభుత్వం పేద ప్రజలపై యుద్ధం చేయవద్దని, వారిపై బుల్డోజర్లు ఎక్కించి ఉసురు పోసుకోవద్దని కె.గోవర్ధన్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 'గుడిసె రహిత' లేదా ఇల్లు లేని కుటుంబం అంటూ ఏదీ లేకుండా, ప్రతి కుటుంబానికి నిలువ నీడ ఉండేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగల్లాగా, బందిపోట్లలాగా తెల్లవారు జామున వెళ్లి ఇళ్లను కూల్చడం సరైన పద్ధతి కాదన్నారు. కమ్యూనిస్టులుగా తాము ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడంలేదన్నారు. కేవలం పేదలు తల దాచుకునేందుకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కబ్జాల చిట్టా ఇస్తాం.. చర్యలు తీసుకోండి: సుధాకర్నిలువ నీడ లేని పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీలేనని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయో, ఎక్కడెక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను అక్రమించుకున్నారో ఆ వివరాలన్నీ తాము ఇస్తామని, ధైర్యముంటే వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుధాకర్ సవాల్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని వెలుగులోకి తెచ్చింది కమ్యూనిస్టులేనని, బడా బాబుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడుతున్నది కూడా తామేనని స్పష్టం చేశారు.అధికారుల అత్యుత్సాహంపై విచారణ జరపాలి : భరత్ కొంతమంది పోలీస్ అధికారులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు కొందరు పెద్దల అండతో పేదలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఇళ్లను కూల్చివేస్తున్నారని భరత్ ఆగ్రహంవ్యక్తం చేశారు. అసలు ఈ కూల్చివేతలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయా లేక అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక వేళ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అధికారులే సొంత నిర్ణయాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పేదలపై దాడులకు తెగబడుతున్న అధికారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇసుక మాఫియా అక్రమాలకు

## బలైన నిండు ప్రాణం

**భద్రాద్రి కొత్తగూడెం :** అంబులెన్స్కు సైతం దారి ఇవ్వకుండా లారీలను రహదారిపై అడ్డంగా నిలిపడంతో ఒక నిండు ప్రాణం పోయింది. అంబులెన్స్ కు దారి లేకపోవడంతో కుటుంసభ్యులు భుజంపై రోగిని మోసుకెళ్లిన ఘటన ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం సాంబాయిగూడెం నుండి రామానుజవరం వరకు రహదారిపై అడ్డంగా ఇసుక లారీలు నిలిపారు. అదే మార్గంలో మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో పురుగుల మందు తాగిన వంశీ(35) అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా, కనీసం అంబులెన్స్కు కూడా ఇసుక లారీలు దారి ఇవ్వలేదు. చివరకు రోగి వంశీని భుజంపై మోసుకుని వెళ్ళే సరికి ప్రాణాలు కోల్పోయాడు. ఇసుక లారీలు రోడ్డును బ్లాక్ చేయడంతోనే వంశీ మృతి చెందాడని చేస్తున్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే

**సూర్యాపేట :** పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ను స్థానిక సభ్యురాలు పద్మావతి రెడ్డి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె హెల్త్ చెకప్ చేయించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూదిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కోదాడ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు.జీవి హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు , కారింగుల అంజన్ గౌడ్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సి లర్లు, కందుల కోటేశ్వరరావు , కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడ టౌన్ లో ఉన్న వివిధ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలి..

**ఆల్ ఇండియా స్టూడెంట్స్, జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...**

**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 42 కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, ఆల్ ఇండియా స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, ఈ సందర్భంగా మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నేడు ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కర్కులం ఆక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారు, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, విద్యదానం చేయాల్సినటువంటి విద్యా సంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారి వేలాది రూపాయల ఫీజులను దండుకుంటున్నారు, నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు డబ్బుల మీద ఉన్నటువంటి వ్యామోహం విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, ప్రతి విద్య సంవత్సరం విద్యార్థుల మార్కుల పాస్ పర్సంటేజ్ లో మాత్రం విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయి, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్నటువంటి ఆలోచన విద్యార్థులు భవిష్యత్తు మీద ఉంటే బాగుంటుందని, విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా అధిక ఫీజుల దోపిడికి పాల్పడుతున్నటువంటి పలు ప్రైవేట్ పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని అమ్మ వెంకటేష్, ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..

## నేటి నుండి విత్తన మేళా-రైతులకు ఆహ్వానం:

## వ్యవసాయ అధికారి ప్రభావతి:

**రామడుగు :** రామడుగు మండలంలోని అన్ని రైతువేదికలలో రామడుగు దేశ్రాజుపల్లి వెదిర వెలిచాల రంగసాయి పల్లి గోపాలరావు పేట వేదికలలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తేదీ 23 మంగళవారం నుండి తేదీ 30 మంగళవారం వరకు విత్తన మేళా నిర్వహించబడునని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన మేరకు 7 సన్న రకాల సాంబ మసూరి తెలంగాణ సోనా హెచ్ఎంటి సోనా జై శ్రీరామ్ కూనారం సన్నాలు సిద్ధి కేఎన్ఎం 7715 వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు.రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా రామడుగు వ్యవసాయ అధికారి ప్రభావతి రైతులను కోరారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

**ఆటో కార్మిక సంఘం సిఐటియుమండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్**

**యుద్ధ ముగిసిన ప్రజలకు ఉపశమనం కల్పించని ప్రభుత్వాలు**

**పరవాడ :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముత్యమాంబ ఆటో కార్మిక సంఘంసిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులుగనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెరుగుతున్న జీవన వ్యయం, ఇంధన ధరల భారం కారణంగా ఆటో కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ధరలు గతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ముగిసింది.అయితే తగ్గిన కూడ ఆయిల్ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించడంలో ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. ప్రజలపై పన్నుల భారం మోపడం ద్వారా ప్రభుత్వాలు భారీ ఆదాయం పొందుతున్నాయని, కానీ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా వ్యవసాయం, రవాణా, చిన్న వ్యాపారాలు, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోందన్నారు. ఆటో కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. రోజంతా కష్టపడి పనిచేసినా ఇంధన ఖర్చులు, వాహనాల నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు పెరగడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు చెల్లించలేక అనేక మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. వంటగ్యాస్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా జీవన వ్యయం మాత్రం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను తగ్గించడంతో పాటు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బీమా, పెన్షన్, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ షబాన్, కే. అప్పలనాయుడు, నరసింహమూర్తి, పైల. తాతారావు, తలారి రామకృష్ణ, పోలవరపు తాతారావు, కూండ్రపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ నగరంగా ధోలేరా.. పెట్టుబడిదారుల పరిశీలన

హైదరాబాద్‌లో ధోలేరా అవకాశాలపై ఇన్వెస్టర్ మీట్
అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక వసతులపై అవగాహన
దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాలను వివరించిన నిర్వాహకులు

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూన్ 22 :




గుజరాత్‌లో అభివృద్ధి చెందుతున్న ధోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఎస్ఐఆర్)లో పెట్టుబడి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు నెస్టోరియా ఫార్చ్యూన్ పార్క్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలిలోని లీ మెరిడియన్ హోటల్‌లో ఇన్వెస్టర్ మీట్ నిర్వహించారు. సమావేశంలో ధోలేరా ప్రాంత అభివృద్ధి దిశ, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక అవకాశాలు, భవిష్యత్ వృద్ధి అవకాశాలపై పెట్టుబడిదారులకు సవివరంగా వివరించారు. దేశంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన పారిశ్రామిక నగరాల్లో ధోలేరా ఒకటిగా రూపుదిద్దుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. ఢిల్లీ--ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం సుమారు 920 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉందని పేర్కొన్నారు. సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెరుగుతున్న అవకాశాలు ఈ ప్రాంతాన్ని పెట్టుబడిదారుల దృష్టిలోకి తీసుకువస్తున్నాయని వివరించారు. అహ్మదాబాద్--ధోలేరా ఎక్స్‌ప్రెస్‌వే, రైలు అనుసంధానం, నీటి సరఫరా వ్యవస్థలు, విద్యా--ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధితో పాటు నివాస, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా చేపడుతున్న ప్రణాళికలను సమావేశంలో వివరించారు. అభివృద్ధి రూపకల్పనకు సంబంధించిన వివరాలు, ప్రత్యక్ష సైట్ వీడియోలను ప్రదర్శించగా హాజరైన పెట్టుబడిదారులు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్ పెట్టుబడి ప్రణాళికల్లో కేవలం భూమి లేదా ధరలకే పరిమితం కాకుండా ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక విస్తరణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు సూచించారు. హైదరాబాద్‌కు చెందిన పెట్టుబడిదారులు దీర్ఘకాలిక అవకాశాలను అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

## నందిగామ లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి



ఏడీఈ రవీందర్ కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ కొమ్ము కృష్ణ,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

నందిగామ గ్రామపంచాయతీతో పాటు హామ్లెట్ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలని గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులతో కలిసి నందిగామ విద్యుత్ శాఖ ఏడీఈ రవీందర్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామంలోని పలు వార్డులు, తండాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వినతిపత్రంలో వివరించారు. చంద్రాయన్‌గూడలో పాడైన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మార్చాలని, 6వ వార్డులో త్రీఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 1వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని సూచించారు.గాంధీచౌక్ పరిసరాల్లో ప్రమాదకరంగా మారిన పాత, నాణ్యతలేని విద్యుత్ వైర్లను తొలగించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని, శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ల వల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున వాటికి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజల భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా దృష్ట్యా సమస్యలను అత్యవసరంగా పరిష్కరిస్తామని ఏడీఈ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ సి. నర్సింలు, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, శివగల్ల ప్రవీణ్, బొమ్మగళ్ల నర్సింలు, టైలర్ కృష్ణ, చెరసాని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలపై నిర్లక్ష్యం.. కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు వద్ద
టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రాము యాదవ్
వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్,



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయని టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు రాము యాదవ్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, తగిన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజులు, పుస్తకాలు, ప్రత్యేక కోచింగ్‌లు, ఇతర ఛార్జీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి? ఎన్ని ప్రైవేట్ కళాశాలలకు అనుమతులు ఇచ్చారు? వాటి గుర్తింపులు, అనుమతులు, నిబంధనల అమలు పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలు విద్యార్థుల్లో వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు.ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలు, అనుమతుల వ్యవహారాలపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి నివేదికను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.
“విద్య హక్కు... వ్యాపారం కాదు. ప్రభుత్వ విద్యను కాపాడటం, విద్యార్థుల హక్కులను రక్షించడం కోసం టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం” అని రాము యాదవ్ స్పష్టం చేశారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

ఆటో కార్మిక సంఘం సిఐటియుమండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్
యుద్ధ ముగిసిన ప్రజలకు ఉపశమనం కల్పించని ప్రభుత్వాలు

**పరవాడ :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముత్యమాంబ ఆటో కార్మిక సంఘంసిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులుగనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెరుగుతున్న జీవన వ్యయం, ఇంధన ధరల భారం కారణంగా ఆటో కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ధరలు గతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ముగిసింది.అయితే తగ్గిన కూడ ఆయిల్ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించడంలో ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. ప్రజలపై పన్నుల భారం మోపడం ద్వారా ప్రభుత్వాలు భారీ ఆదాయం పొందుతున్నాయని, కానీ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా వ్యవసాయం, రవాణా, చిన్న వ్యాపారాలు, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోందన్నారు. ఆటో కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. రోజంతా కష్టపడి పనిచేసినా ఇంధన ఖర్చులు, వాహనాల నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు పెరగడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు చెల్లించలేక అనేక మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. వంటగ్యాస్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా జీవన వ్యయం మాత్రం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను తగ్గించడంతో పాటు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బీమా, పెన్షన్, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ షబాన్, కే. అప్పలనాయుడు, నరసింహమూర్తి, పైల. తాతారావు, తలారి రామకృష్ణ, పోలవరపు తాతారావు, కూండ్రపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షుడిగా ఎలుగని రాములు గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 23



గ్రామాల అభివృద్ధితో పాటు ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం నూతన గౌరవ అధ్యక్షుడు ఎలుగని రాములు గౌడ్ తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని 44 హోటల్‌లో నిర్వహించిన ఉప సర్పంచుల సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మక్తగూడ గ్రామ ఉప సర్పంచ్ ఎలుగని రాములు గౌడ్‌ను షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.తనపై విశ్వాసం ఉంచి గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్న నియోజకవర్గంలోని అన్ని మండలాల ఉప సర్పంచులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమష్టి కృషితో ఉప సర్పంచుల సంక్షేమం కోసం పనిచేద్దామని తెలిపారు.

## చిన్న కంజర్లలో బిజెపి బికాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్.



బిజెపిబి కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బి ఆర్ ఎస్ చేరిక.

తెలుగు జ్యోతి న్యూస్ 22 జూన్ తెలుగు జ్యోతి రిపోర్టర్.

పటాన్చెరు, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో ఆదివారం నాడు బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయేది మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వమే అని భీమా వ్యక్తం చేశారు. ఈ పరిణామం ఆయా పార్టీలకు గట్టి షాక్ గా పరిగణించబడుతుంది.

## మంజీరా పంపు హౌస్ లో నీటిని శుద్ధి చేసే ట్యాంకులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్.

సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కూన సంతోష్.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 22 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలోని మంజీరా పంప్ హౌస్ లో నీటి శుద్ధి చేసే ట్యాంకుల శుభ్రపరిచే పనులను సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, సంగారెడ్డి పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భం గా సంగారెడ్డి పాత బస్టాండ్ మరియు కొత్త బస్టాండ్ చౌరస్తా ప్రాంతాలను అనుసంధా నం చేసే ఇంటర్ కనెక్షన్ పైప్ లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా, మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయిన సందర్భంలో కూడా పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, నిర్మించిన పాత పంపు నుంచి నీటి సరఫరా అందించే విధంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా అందించేందుకు మున్సిపల్ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు.

## గూడూరుకు గ్రంథాలయం మంజూరు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 22

కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మధుసూదన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, గూడూర్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు, విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ, గ్రామ యువతకు పోటీ పరీక్షలు, ఉన్నత విద్యాభ్యాసానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఈ నిర్ణయం తీసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి, అలాగే సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గట్టు చంద్రయ్య, అరవింద్, శివ, సామెల్, కాంగ్రెస్ నాయకులు మోడీ శేఖర్, రాజు, దయాకర్, మల్లేష్, మైలారం విశాల్, సతీష్, సలీం పాషా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## .కేదార్నాథ్ ను దర్శించుకున్న: గూడూరు. .12జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గూడూరు సమత మహేష్ గౌడ్.





.పరమశివుని దర్శనంతో జన్మ ధన్యమైంది: గూడూరు మహేష్ గౌడ్.

తెలుగుజ్యోతి హైదరాబాద్,జూన్ 22:

కేదార్ నాథ్ మహా పరమశివుని జ్యోతిర్లింగాలను దర్శించుకోవడంతో నా జన్మ ధన్యమైందని గూడూరు మహేష్ గౌడ్ అన్నారు. ఉత్తరాఖండ్ రుద్ర ప్రయాగ్ జిల్లాలోని కేదార్నాథ్ హిందువులకు అత్యంత పవిత్రమైన చార్ధామ్ యాత్రలో భాగంగా యంనోత్రి,గంగోత్రి, కేదార్నాథ్,బద్రీనాథ్ పుణ్యక్షేత్రాలను గూడూరు మహేష్ గౌడ్ ప్రాణ స్నేహితులతో దర్శించుకున్నారు. అనంతరం మందాకిని నది తీరాన మహా పరమశివుని 12 జ్యోతిర్లింగాలను గూడూరు సమత మహేష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గూడూరు మహేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర స్వామి,కోట మైసమ్మ తల్లి కరుణ కటాక్షంతో కేదార్నాథ్ లోని 12 జ్యోతిర్లింగాలను పూర్తి చేసుకున్న సందర్భంగా మహాశివుని దర్శించుకునే మహా పుణ్యభాగ్యం ఆ భగవంతుడు నాకు అనుగ్రహించాడని గూడూరు మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు సమత మహేష్ గౌడ్, బబ్బూరి రమాదేవి శ్రీకాంత్ గౌడ్,పాండల అపర్ణ శివకుమార్ గౌడ్,పోచారం మాజీ సర్పంచ్ చెరుకు సరిత బద్రినారాయణ గౌడ్, భవాని శివశంకర్ తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఎస్ ఐ ఆర్ 2026 శిక్షణ ఘన విజయం





**ఓటరు జాబితా సవరణలో ఖచ్చితత్వం**
**పారదర్శకతపై అధికారుల దృష్టి**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :22 జూన్ :

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ )--2026 కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓలు), బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు) కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా సవరణకు సంబంధించిన విధానాలు, కొత్తగా పేర్ల నమోదు, తొలగింపులు, సవరణలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే బి ఎల్ ఓ లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా ప్రాక్టికల్ మార్గదర్శకాలు కూడా అందించారు. అదేవిధంగా, పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితా సిద్ధం చేయడం ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో చేరేలా, అర్హత లేని పేర్లు తొలగించేలా క్షుణ్ణంగా పని చేయాలని సూచించారు. ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతినిధులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకుంటూ చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం నిర్మాణాత్మక చర్చలతో సాగింది. ఈ సందర్భంగా ఆల్విన్, మాదాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లకు చెందిన ఉప కమిషనర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏ ఈ ఆర్ ఓ ఎస్ )పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. మొత్తానికి, ఎస్ ఐ ఆర్ --2026 విజయవంత అమలుకు ఈ శిక్షణ కీలకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# అమీన్పూర్. బొల్లారం రోడ్డుపై ఆక్రమణల బీభత్సం... మలుపుల్లో భారీ వాహనాలతో ప్రాణాలకు ముప్పు

**పంచర్ షాపులు, రోడ్డుపై నిలిపిన భారీ వాహనాలతో ప్రయాణికుల్లో ఆందోళన**

అమీన్పూర్, జూన్ 22: తెలుగు జ్యోతి




అమీన్పూర్ నుండి బొల్లారం వెళ్లే ప్రధాన రహదారిపై పంచర్ దుకాణాల వద్ద భారీ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తుండటంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మలుపుల వద్ద ట్రక్కులు, ఇతర భారీ వాహనాలు నిలిపివేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మాట్లాడుతూ, పంచర్ దుకాణాలు రోడ్డుపై కాకుండా లోపల ఉండాలి. కానీ మలుపుల వద్దే వాహనాలను నిలిపివేస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం. మా ప్రాణాలకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది. అని ప్రశ్నిస్తున్నారు. అలాగే రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడానికి అనుమతి ఎవరు ఇచ్చారు ప్రజల భద్రత కంటే ఆక్రమణలకే ప్రాధాన్యత ఇస్తున్నారా. అంటూ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.
స్థానికుల కథనం ప్రకారం, ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రహదారిపై నిలిపిన భారీ వాహనాలు ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రజల డిమాండ్ రహదారిపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలి. మలుపుల వద్ద నిలిపిన భారీ వాహనాలను తొలగించాలి. ట్రాఫిక్ మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలి. ప్రమాదాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలి.ప్రజల ప్రాణాల కంటే ఆక్రమణలే ముఖ్యమా అనే ప్రశ్న ఇప్పుడు అమీన్పూర్ బొల్లారం రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అమీన్పూర్ బొల్లారం రోడ్డుపై ఆక్రమణలు... మలుపుల్లో నిలిపిన భారీ వాహనాలతో ప్రమాదాల ముప్పు... అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

# డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించిన పెద్దాపురం దుర్గయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు.

**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌహాన్ సుభాన్ సింగ్. జిల్లా కమిటీ నాయకులు సత్కరించారు.**

తెలుగు జ్యోతి న్యూస్ 22 జూన్
సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, డీ ప్రేమానందం కు ఈమధ్య ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు, డీ ప్రేమానందం కు డాక్టరేట్ అవార్డు ఇచ్చిన సందర్భంగా, సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య ఆధ్వర్యంలో వారు సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ ప్రేమానందం కు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా శాలువాలతో సత్కరించి పూలమాలలు, పూల బోకే ను అందించి, స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపురం దుర్గయ్య మాట్లాడుతూ గత మూడు దశాబ్దాల నుంచి సామాజిక కార్యకర్తగా వివిధ ప్రజాసంఘాలలో, తెలంగాణ ఉద్యమంలో, మరియు హాస్టల్ విద్యార్థిని విద్యార్థుల సమస్యలపై, రైతుల సమస్యలపై, ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు, మాజిక సేవ చేసిన సందర్భంలో కెసిఆర్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, మరియు వారి ప్రతినిధి బృందం డాక్టరేట్ అవార్డు ఇచ్చి గౌరవించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. చౌహాన్ సుభాన్ సింగ్ ,ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారు మాట్లాడుతూ డాక్టర్ ప్రేమానందం కు డాక్టర్ అవార్డు ఇచ్చిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపురం దుర్గయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాన్ సింగ్ జవాన్, మారుతి దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర కోకన్వీనర్, కే శేఖర్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, గంగేరి శ్రీనివాస్ దళిత బహుజన జిల్లా నాయకులు, విజయనంద్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు, తలారి రవీందర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రశాంత్ జిల్లా దళిత సంఘం నాయకులు, స్వామి దాస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ కార్మిక హక్కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొని డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.






## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను ..




**కలిసి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింతా ప్రభాకర్.**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 22 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, త్రాగునీటి సౌకర్యం, రోడ్లు, విద్యాసంస్థలు, గ్రామీణ మౌలిక వసతులు తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సదాశివపేట మండలం బొబ్బిలిగామ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుందని, అలాగే పాఠశాల భవన గోడలు దెబ్బ తినడంతో కరెంటు షాక్ వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గోడలతో పాటు , గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినామన్నారు( ఎస్ డి ఎఫ్) కింద రూపాయలు ఐదు కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నామని తెలియజేశారు. మల్కాపూర్ గ్రామంలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటి నంబర్లు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినామన్నారు. కంది మండలం ఉత్తరపల్లి గ్రామ పరిధిలో పన్యాల నాగరాజు ఇల్లు నుంచి చిట్యాల అఖిల్ ఫీల్డ్ వరకు రోడ్డు నిర్మాణానికి రూపాయలు ,23 లక్షల అంచనా వ్యయంతో పరిపాలన అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సూరారం గ్రామంలోని( యూ పీ ఎస్) పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరగా, జిల్లాలోని పెండింగ్ బిల్లుల వివరాలను పరిశీలించి చెల్లింపులు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గిర్మాపూర్ గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డు ట్రిబుల్ ఆర్ భూ బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో బయోమెట్రిక్ విధానాన్ని సడలించాలని కోరడం జరిగిందన్నారు. అధిక వయస్సు కలిగిన రైతులకు వేలిముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో నష్టపరిహారం చెల్లింపులు ఆలస్యం అవుతుందని కలెక్టర్ తెలియజేశామన్నారు. (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా (బి ఎ ల్ ఓ) లు పట్టణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ సర్వే సక్రమంగా నిర్వహించడం లేదని బిఎల్ ఓ లకు సరైన సమాచారం అందడం లేదని, దీంతో నివేదికల్లో పొరపాటు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ కి చెప్పడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేశారు . 2026బ27 సంవత్సరానికి రూపాలు 1.98 కోట్లతో బోర్వెల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ కళాశాలలపై నిర్లక్ష్యం.. కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు వద్దు -- టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రాము యాదవ్**

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి
తెలుగు జ్యోతి న్యూస్,



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయని టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు రాము యాదవ్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, తగిన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజులు, పుస్తకాలు, ప్రత్యేక కోచింగ్‌లు, ఇతర ఛార్జీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి? ఎన్ని ప్రైవేట్ కళాశాలలకు అనుమతులు ఇచ్చారు? వాటి గుర్తింపులు, అనుమతులు, నిబంధనల అమలు పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలు విద్యార్థుల్లో వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలు, అనుమతుల వ్యవహారాలపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి నివేదికను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.
“విద్య హక్కు... వ్యాపారం కాదు. ప్రభుత్వ విద్యను కాపాడటం, విద్యార్థుల హక్కులను రక్షించడం కోసం టీఆర్ఎస్ రక్షణ పార్టీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం” అని రాము యాదవ్ స్పష్టం చేశారు.

# 112వ చిత్రానికి ముహూర్తం ఖరారు



అగ్ర కథానాయకుడు బాలకృష్ణ వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 111వ సినిమా చిత్రీకరణ ఇటీవలే మొదలైంది. ముంబయి నేపథ్యంలో సాగే ఈ కథలో బాలకృష్ణ శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇదిలావుండగా బాలకృష్ణ 112 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంచలన కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ సినిమాను ఎస్‌ఎల్‌వీ సినిమాస్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని నిర్మించబోతున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 25న ఏపీ రాజధాని అమరావతి సమీపంలోని వెంకటాయపాలెం టీటీడీ ఆలయంలో ఘనంగా ప్రారంభించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో ప్రకటించనున్నారు

# అతనికే అప్పగించండి!




సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తారల్లో శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ముద్దుగుమ్మ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పింక్ కలర్ నైట్ సూట్‌లో ఉన్న ఓ ఫొటోని ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, దాని కింద.. 'ఒకవేళ నేను తప్పిపోతే.. దయచేసి శిఖర్ పహారియాకు నన్ను అప్పగించండి' అంటూ ఓ చమత్కారమైన సందేశాన్ని పొందుపరిచింది జాన్వీ. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'ఎంతో ముద్దుగా ఉంది' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, 'రిలేషన్‌షిప్ గోల్స్' అంటూ మరొకరు అభినందించారు. జాన్వీ, శిఖర్ పహారియా గత కొంతకాలంగా రిలేషన్‌లో ఉన్న విషయం విదితమే. అయితే, ఈ బంధాన్ని అధికారికంగా మాత్రం వారు ధృవీకరించలేదు. గతంలో 'శిఖర్' అనే పేరున్న నెక్లెస్‌ని జాన్వీ ధరించి కనిపించడం, శిఖర్ కూడా జాన్వీ నటించిన సినిమాలను సోషల్ మీడియా వేదికగా ప్రశంసించడం, వీటితోపాటు గత ఏడాది జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాన్వీతో కలిసి శిఖర్ కూడా సందడి చేయడం.. ఇవన్నీ వీరి రిలేషన్ రూమర్స్‌కి బలాన్ని చేకూర్చాయి. జాన్వీ రీసెంట్ పోస్ట్‌తో అది రూఢీ అయ్యింది.

# భాగ్యనగరిలో మెగా హంగామా



అగ్ర హీరో చిరంజీవి ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో తన 158వ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రం ఇటీవలే పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్నది. సోమవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది. షెడ్యూల్‌కీ షెడ్యూల్‌కీ ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా యమస్పీడ్‌లో షూటింగ్‌ని కానిచ్చేస్తున్నారు దర్శకుడు బాబీ. దానికి మెగాస్టార్ కూడా కావాల్సినంత సహకారం అందిస్తున్నారు. ఈ తాజా షెడ్యూల్‌లో చిరంజీవితోపాటు ప్రధాన తారాగణమంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలకమైన టాకీ పార్ట్‌ని ఈ షెడ్యూల్‌లో పూర్తి చేయనున్నారు. ఇదిలావుంటే.. తాజాగా పొల్లాచ్చీ షెడ్యూల్‌కి సంబంధించిన విశేషాలను తెలియజేస్తూ ఓ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. అక్కడ కొంత టాకీతోపాటు యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్టు ఈ వీడియో చూస్తే తెలుస్తున్నది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరు–బాబీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రెస్టేజియస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర రెండు విభిన్నకోణాల్లో సాగుతుందని ఇన్‌సైడ్ టాక్. చిరంజీవి కూతురుగా అనస్వర రాజన్ నటిస్తున్న ఈ సినిమాలో నివేద పేతురాజ్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలు ప్రకటించాల్సివుంది. ఈ చిత్రానికి కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్.




# కొత్తవారికి అవకాశాలు కల్పిస్తాం!

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) నిర్వహించిన 'టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2026' ప్రదానోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యూరీ ఛైర్మన్, నటి ఇంద్రజ విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు. శ్రీనుగాడి సైకిల్ స్టోరీ, సైబర్ స్లేవరీ, మాతృదేవోభవ షార్ట్ ఫిల్మ్‌లు వరుసగా ఉత్తమ, ద్వితీయ, తృతీయ చిత్రాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 12 ఏళ్లయిన సందర్భంగా ఈ అవార్డులను అందజేశామని అన్నారు. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఈ కాంటెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించామని, 60కిపైగా ఎంట్రీలు వచ్చాయని, విజేతలకు ఇండస్ట్రీలో అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నగదు బహుమతుల్ని కూడా పెంచుతున్నామని ప్రతాని రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే గొప్ప లక్ష్యంతో ఆర్.కె.గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, అద్భుతమైన స్పందన లభించిందని జ్యూరీ ఛైర్మన్ ఇంద్రజ ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌సీసీ వైస్ ప్రెసిడెంట్ గురురాజ్, ఫైట్ మాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223